ఏకదంతుడి మట్టి విగ్రహాల పంపిణీ

ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో శుక్రవారం పలు ప్రాంతాల్లో ఏకదంతుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్ నంబర్ 4లో ఎంపీ డా. లక్ష్మణ్, బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ముఠా నరేష్ ఆధ్వర్యంలో సిద్దంశెట్టి అపార్ట్‌మెంట్ వద్ద, రాంనగర్ రామాలయం వద్ద ఎమ్మెల్యే ముఠా గోపాల్, హెచ్ఎండీఏ, హైదరాబాద్ జిందాబాద్, యునైటెడ్ ఫోరంల సంయుక్తాధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని ఎస్‌బీఐ పార్కులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ బి. పద్మావెంకట్‌రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాతరామాలయం వీధిలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతీదివాకర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో భక్తులకు మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ప్రారంభించారు. ఆరైజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవాడిగూడ శివాజీ చౌక వద్ద, నల్లకుంట డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ యాకర అమృత వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గోల్నాక డివిజన్ శంకర్‌నగర్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, భోలక్‌పూర్‌లో పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, బాపూజీనగర్‌లో కాంగ్రెస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో, భోలక్‌పూర్ డివిజన్‌లోని ఎస్‌బీఐ కాలనీలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేశారు.

బతుకమ్మకుంట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొట్ల శివకుమార్, రాంనగర్ ఆర్యవైశ్య సంఘం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవీ సేవా సమితి రాంనగర్ శాఖల సంయుక్తాధ్వర్యంలో సంస్థ ప్రనిధులు, రాంనగర్ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బాగ్‌లింగంపల్లిలో కార్పొరేటర్ రవిచారి, పద్మా కాలనీలో అసోసియేషన్ నాయకుడు రితీష్, న్యూనల్లకుంటలోని సెయింట్ మేరీ హైస్కూల్ కరస్పాండెంట్ వై. వెంకటరెడ్డి విద్యార్థులకు, అంబర్‌పేట పటేల్‌నగర్‌లో కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, ప్రేమ్‌నగర్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



గాంధీనగర్‌లో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంపీ డా. లక్ష్మణ్





రాంనగర్ రామాలయం వద్ద, డీడీ కాలనీలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ దయానందగుప్తా పిలుపునిచ్చారు. కాచిగూడలోని వైశ్య హాస్టల్ ఆడిటోరియంలో హాస్టల్, ట్రస్ట్‌బోర్డు సంయుక్తాధ్వర్యంలో వేలూరు లింగయ్యగుప్తా శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, స్కూల్ బ్యాగులు, టెక్స్ట్‌బుక్స్, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ మాజీ హెచ్‌వోడీ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ జి. ధనుంజయ, హాస్టల్ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి విశ్వనాథం నాగేశ్, ప్రెసిడెంట్ ఉప్పల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి పబ్బటి రవిప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు రిక్షాలను అందజేస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

రోడ్లపై చెత్త వేయొద్దు

ముషీరాబాద్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై చెత్త వేయొద్దని ఇంటికి వచ్చే రిక్షా కార్మికులకు ఇవ్వాలని కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ముషీరాబాద్‌లో జీహెచ్ఎంసీ కార్మికులు ముగ్గురికి చెత్త రిక్షాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుషాల్‌గౌడ్, బీజేపీ ముషీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కంచికుమార్ తదితరులు పాల్గొన్నారు.



డ్రై డే కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తదితరులు

కాచిగూడలో దోమల నివారణకు చర్యలు

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో దోమల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని తెలంగాణ యువతి మండలి చౌరస్తా వద్ద డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. రోడ్లపై చెత్త వేయొద్దని ప్రజలకు సూచించారు.

ఆరోగ్యంపై అవగాహన

ముషీరాబాద్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ముషీరాబాద్ శివాలయం చౌరస్తా వద్ద నిర్వహించారు. ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి వివరించారు. వైద్య సిబ్బంది, మలేరియా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం ఉన్నతస్థితికి చేరుస్తుంది

చిక్కడపల్లి, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం ఉన్నతస్థితికి చేరుస్తుందని, అందుకు నటి భానుమతి, రచయిత్రి అశోక్‌వర్ధన్ ఉదాహరణ అని ఐఏఎస్ విశ్రాంత అధికారి డా. కేవీ రమణాచారి అన్నారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రఖ్యాత నటి, దర్శకురాలు భానుమతి రామకృష్ణ శతజయంతి ముగింపు సందర్భంగా కిన్నెర-భానుమతి సాహితీ పురస్కారం శారదా అశోక్‌వర్ధన్‌కు బహూకరించారు. సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, కిన్నెర రఘురామ్, సినీ విజ్ఞాన విశారద ఎస్‌వీ రామారావు తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గ, లక్ష్మణ్, ఆదినారాయణ తదితరులు భానుమతి సినిమాల్లోని పాటలు పాడారు.



శారదా అశోక్‌వర్ధన్‌కు పురస్కారాన్ని బహూకరిస్తున్న రమణాచారి తదితరులు

వరద బాధితుల సహాయార్థం

వీబీజీఎంఎంఎన్ సంస్థల విరాళం రూ. 2 లక్షలు

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాలకు వీబీజీఎంఎంఎన్ సంస్థలు రెండు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించాయి. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంస్థల చైర్మన్ మడిపడిగ రాజు మాట్లాడారు. త్వరలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఒక్కొక్క రాష్ట్రానికి లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేయనున్నట్లు చెప్పారు. తమ సంస్థ సేకరించిన విరాళాలను కూడా సీఎంల సహాయ నిధికి అందజేస్తామని తెలిపారు.

'ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి'

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. కాచిగూడ డిపోలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో డీఎం టి. రఘు, అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రీనివాసులు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణికురాలి బ్యాగ్ చోరీ అయింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లో నివసిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అశ్విని ఢిల్లీలో హజ్రత్ నిజాముద్దీన్‌లో కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాచిగూడ వస్తోంది. మంచిర్యాల వద్ద ఆమె తలకింద ఉన్న బ్యాగ్‌ను దొంగలు అపహరించారు. అందులో మూడు సెల్‌ఫోన్‌లు, మూడున్నర తులాల రెండు బంగారు రింగులు, రూ. 42 వేలు ఉన్నాయి. బాధితురాలు శుక్రవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం మంచిర్యాల రైల్వే పీఎస్‌కు బదిలీ చేశామని సీఐ చెప్పారు.

మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి

- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): గణేశ్ మండపాలకు నిరంతరాయ విద్యుత్‌సరఫరా చేయాలని, మండపాల్లో భద్రతా చర్యలు పాటించేలా నిర్వాహకులకు సూచించాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ దక్షిణ తెలంగాణ విద్యుత్‌పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆపరేషన్స్ డైరెక్టర్ డా.నర్సింహులు, చీఫ్ ఇంజనీర్స్ పి.ఆనంద్, కె.సాయిబాబా, ఎస్‌ఈలతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. సిబ్బంది, అధికారులు తమ పరిధిలోని మండపాలను సందర్శించి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు.

బైరు మల్లయ్యకు నివాళి

రాంనగర్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన నాయకుడు బైరు మల్లయ్య అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ కొనియాడారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, కల్లు గీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య 4వ వర్ధంతి కార్యక్రమం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటరమణ మాట్లాడుతూ.. వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు నాటి నాయకుల హయాంలో సాధించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరామ్‌నాయక్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నరేష్, నాయకులు పెద్ది రాజా ప్రతాప్, కాసాని రజిత, ఇందిర, పొన్నం రాజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బైరు మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేకపోతుల వెంకటరమణ, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు

కాచిగూడలో 215 మండపాలకు దరఖాస్తులు

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో 215 వినాయక మండపాల ఏర్పాటుకు దరఖాస్తులు అందాయని సీఐ చంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదన్నారు. వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి

నల్లకుంట డివిజన్ కన్వీనర్‌గా రాంజగదీష్



నల్లకుంట, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నల్లకుంట డివిజన్ కన్వీనర్‌గా ఎస్. రాంజగదీష్ ముదిరాజ్ నియమితులయ్యారు. శుక్రవారం సమితి కన్వీనర్ జి. ఆనంద్‌గౌడ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ కో-కన్వీనర్‌గా శక్తిసింగ్

రాంనగర్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కో-కన్వీనర్‌గా బీజేవైఎం సికింద్రాబాద్ మహాకాళి జిల్లా కార్యదర్శి శక్తిసింగ్ నియమితులయ్యారు. ఆయనకు నియోజకవర్గం కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, బీజేవైఎం సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ నియామకపత్రం అందజేశారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయండి'

కవాడిగూడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ కార్యకర్తలకు సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్డును ఆయన చేతుల మీదుగా ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదును రెట్టింపు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వంశీరామరాజు, రేలంగి నరసింహారావును సన్మానిస్తున్న ధర్మారావు

ధర్మారావు అభినందనీయుడు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో 63 సంవత్సరాలుగా కృషి చేస్తున్న ఇట్‌క్లా, ఫాస్ ఫిలిం సొసైటీల వ్యవస్థాపకుడు డా. కె. ధర్మారావును చిక్కడపల్లిలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత రామసత్యనారాయణ, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ.. దేశవిదేశాల్లో సాంస్కృతిక, కళా, సినిమా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న ధర్మారావు అభినందనీయుడన్నారు. కార్యక్రమంలో భాగంగా ధర్మారావు వంశీ అధినేత రామరాజు, సీనియర్ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్ రఫీ, డా. విజయకుమార్ తదితరులను సన్మానించారు. రసమయి రాము, కిన్నెర రఘురామ్, యువకళావాహిని లంక లక్ష్మీనారాయణ, ఆరాధన జి. వెంకటరెడ్డి, లోకం కృష్ణయ్య, సినీగాయకులు నిహాల్, మిత్ర పాల్గొన్నారు.

'పటాన్ బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి'

ముషీరాబాద్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): పటాన్ బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ నుంచి నిధులు విడుదల చేయించడానికి కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్ అన్నారు. బస్తీలో పొంగుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను ఆయన పరిశీలించారు. సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ మినాజ్, డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్, యువజన కమిటీ అధ్యక్షుడు తమగొండ రాజ్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.



ఆగమన్ కార్యక్రమంలో హారతి ఇస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

'ఆగమన్' అభినందనీయం : హరీష్‌రావు

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కోరారు. శుక్రవారం రాత్రి కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డలో బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి బద్దుల శిరీష, రాష్ట్ర నాయకుడు బద్దుల ఓం ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆగమన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితికి ముందు ప్రతి సంవత్సరం ఆగమన్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, కార్పొరేటర్లు పద్మా వెంకట్ రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బి. వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో 14 అడుగుల గణనాథుడు

ముషీరాబాద్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ 67సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మట్టితో తయారు చేసిన 14 అడుగుల వినాయక విగ్రహాన్ని ముషీరాబాద్‌లో ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని శివుడి ఆకారంలో బోయినపల్లిలో తయారు చేయించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కుషాల్‌గౌడ్ తెలిపారు.

మండపాల నిర్వాహకులకు అధికారులు సహకరించాలి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపాల నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సహకరించాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపాల వద్ద నీటి సౌకర్యంతోపాటు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఎంసీ ఖాజా మొయినొద్దీన్, ఏఎంవోహెచ్ ప్రవీణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

టాటా సంస్థ తీరుపై డీసీఐసీ ఫోరం ఆగ్రహం

నల్లకుంట, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): కారు కొనుగోలు చేసిన వినియోగదారుడు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని టాటా సంస్థపై డీసీఐసీ ఫోరం (డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్) ఆగ్రహం వ్యక్తం చేసింది. కొనుగోలు దారుడి పట్ల నిర్లక్షంగా వ్యవహరించడంతోపాటు, ఇబ్బందులకు గురిచేయడంతో బాధితుడు డీసీఐసీ ఫోరాన్ని ఆశ్రయించారు. డీసీఐసీ పలుమార్లు నోటీసులు పంపించినా టాటా సంస్థ ప్రతినిధులు స్పందించకపోవడంతో సదరు సంస్థపై చర్యలు తీసుకోవాలని అధ్యక్షుడు చంద్రశేఖర్ కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖకు, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాయనున్నారని బాధితుడు తెలిపారు. టాటా సంస్థ బాధితుడు రంగ పవన్‌తోపాటు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సీ.హెచ్. రంగయ్య, ఉపాధ్యక్షుడు ఏడుకొండలు, శుక్రవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టాటా నెక్సన్ ఈవీ కారును కొన్న వినియోగదారుడికి స్టీరింగ్, ఎక్స్‌లేటర్ పనిచేయకపోవడం, బ్రేక్ ఫెయిల్ కావడంతోపాటు కారులో పలు సాంకేతిక సమస్యలు ఎదరుయ్యాయి.

వాహనాన్ని కొన్న 8 నెలల్లో దాదాపు 20 సార్లు షోరూమ్‌కు తీసుకెళ్లాల్సి వచ్చిందని, సర్వీస్ సెంటర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డీసీఐసీలో ఫిర్యాదు చేశాడు. సంస్థ కారు నాణ్యత లోపాలను పట్టించుకోకపోవడమే కాకుండా తన ఫోన్, మెయిల్స్ బ్లాక్ చేశారని రంగపవన్ తెలిపాడు. టాటా నెక్సన్ ఈవీ అమ్మకాలను తక్షణమే నిలిపివేసి, సంస్థ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

ముస్లిం మత గురువు హఠాన్మరణం



సాహెబ్ (ఫైల్)

ముషీరాబాద్, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధిగాంచిన హుస్సేనియా మసీద్ సీనియర్ ఆధ్యాత్మిక మత గురువు సయ్యద్ అలీ కుందుమిరి సాహెబ్(87) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే మోజంఖాన్, యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సాహెబ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తం మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం యాకుత్‌పుర-ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య 60 ఏళ్ళ వయస్సుగల వ్యక్తి పట్టాలు దాటుతున్నాడు. వేగంగా వచ్చిన ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.